క్లుప్తంగా

మెనూ ప్రకారం భోజనం అందించాలి

బాసర: విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికర భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి రమణ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలతోపాటు ప్రైవేటు పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. హెచ్ఎంలు నర్సయ్య, గంగారావు, తేజశ్రీ, ఎంపీఓ గంగాసింగ్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

ఖానాపూర్ ఎంఈవోగా సంధ్యారాణి

ఖానాపూర్: ఖానాపూర్ నూతన ఎంఈవోగా వి.సంధ్యారాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన అంకం ప్రేమ్‌సాగర్ పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోతో పాటు ప్రేమ్‌సాగర్‌ను ఉపాధ్యాయులు, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో బెజ్జారపు మురళి, దాసరి నర్సయ్య, వాల్గొట్ శ్రీనివాస్, శ్రీలత, సుజాత, శ్రీదేవి, గంగాధర్, సంతోష్, కవిత, వనిత, తదితరులు ఉన్నారు.

'బంద్ విజయవంతం చేయాలి'

నిర్మల్‌రూరల్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.7,200 కోట్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈనెల 2, 3, 4 తేదీల్లో చేపట్టే డిగ్రీ కళాశాలల బంద్‌ను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలో నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇందులో నాయకులు రాజు, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలి



వైద్యురాలికి వినతిపత్రం ఇస్తున్న ఆశవర్కర్లు

లోకేశ్వరం: ఆశవర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తోపాటు పెన్షన్ ప్రకటించే వరకు ఉద్యోగ విరమణ ఉండరాదని ఆశ కార్యకర్తల సంఘం మండలాధ్యక్షురాలు ఆనందకుమారి అన్నారు. మంగళవారం కడెంలోని పీహెచ్‌సీలో వైద్యురాలు శైలజకు వినతిపత్రం అందజేశారు. ఆశవర్కర్లను మూడో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వేతనంతో ప్రసూతి, మెడికల్ సెలవు, లుక్యా జువల్ సెలవులను ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆశవర్లర్లు గోదావరి, స్వప్న, మమత, కల్యాణి, సబిత, దేవపాల ఉన్నారు.

పాఠశాల భవనాలు పరిశీలన

దస్తురాబాద్: కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని బుట్టాపూర్, దేవునిగూడెం, గొడిసిర్యాల గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలలను మంగళవారం మండల త్రిసభ్య కమిటీ సభ్యులైన తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీడీవో రమేశ్, ఎంఈవో గంగాధర్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున శిథిల పాఠశాలల భవనాలను గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెలు కళకళలాడాలి



ప్రకృతివనం పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

కుంటాల: పచ్చదనంతో పల్లెలు కళకళలాడాలని డీఎల్పీవో సుదర్శన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సూర్యాపూర్‌లో బృహత్ పల్లె ప్రకృతివనం పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గత సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. ఆక్రమణలకు పాల్పడిన వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎంపీవో ఎంఏ రహీంఖాన్, పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు ఉన్నారు.

చేపలవేట నిషేధం

నిర్మల్: ప్రస్తుతం చేపల సంతానోత్పత్తి కాలం అయినందున శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్టులతోపాటు గోదావరిలో చేపల వేటను రెండు నెలలు నిషేధిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖాధికారి రాజనర్సయ్య తెలిపారు. జులై ఒకటి నుంచి ఆగస్టు 31 వరకు ఈ నిషేధం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వ్యాధుల కాలం.. జర పైలం



ధర్మారంలో ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బంది

- పరిశుభ్రత పాటించాలంటున్న అధికారులు
- గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది



పీహెచ్‌సీలో పరీక్షిస్తున్న డాక్టర్ ప్రత్యూష

లక్ష్మణచాంద: కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఈ కాలంలో ప్రజలు సాధారణంగా కలుషిత నీరు, ఆహారం తీసుకోవడంతోపాటు పరిసరాల అపరిశుభ్రత కారణంగా సాధారణ జ్వరం, జలుబు, మలేరియా, డెంగీ, టైఫాయిడ్ తదితర రోగాల బారిన పడుతుంటారు. ఇప్పటికే అధికారులు గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏఎన్ఎం, ఆశవర్కర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి నిల్వనీటిని పారబోయిస్తూ.. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారు. అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ప్రజలకు సూచిస్తున్నారు.

వారంలో రెండు రోజులు డ్రై డే..

గతంలో వైద్య, పంచాయతీ సిబ్బంది వారంలో ఒక రోజు(శుక్రవారం) డ్రైడే నిర్వహించి ఇంటింటికీ తిరుగుతూ నిల్వ నీటిని పారబోయించి ప్రజలకు అవగాహన కల్పించేవారు. ప్రస్తుతం వారంలో రెండు రోజులు(మంగళవారం, శుక్రవారం) డ్రై డేను నిర్వహిస్తున్నారు. దోమలు వృద్ధిచెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నారు.

దోమలను నివారించే విధానం..

మలేరియా, డెంగీ తదితర రోగాల బారిన పడేందుకు దోమలే ముఖ్యం కారణం. వీటి కట్టడికి ఇళ్లల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి. సమీపంలోని మురుగుకాల్వల్లో ఆయిల్ బాల్స్ వేయిస్తూ దోమతెరలు వినియోగించాలి.

అందుబాటులో ఔషధాలు..

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల ఔషధాలను అందుబాటులో ఉంచినట్లు వైద్యాధికారులు పేర్కొంటున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి నష్టపోవద్దని ప్రజలకు సూచిస్తున్నారు.

పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు



మండలంలోని 18 పంచాయతీల పరిధిలో ఉన్న 23 గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహిస్తున్నాం. క్లోరినేషన్ నీటినే అందిస్తున్నాం. మురుగు కాల్వలు శుభ్రం చేయిస్తున్నాం. ఫాగింగ్ చేయించడం తోపాటు ఆయిల్ బాల్స్ వేయిస్తూ దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం.

– రాధ, ఎంపీడీవో, లక్ష్మణచాంద

జాగ్రత్తలు తీసుకోవాలి



వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మన శరీర ఉష్ణోగ్రత 100 డిగ్రీలు దాటితే జ్వరంగా ఉన్నట్లు పరిగణించాలి. అనారోగ్యంగా ఉన్నట్లు అనిపిస్తే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలి. వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందిస్తాం.

– ప్రత్యూష, పీహెచ్‌సీ వైద్యురాలు, లక్ష్మణచాంద

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. భోజనానికి ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.
- కాచి చల్లార్చిన నీటిని, తాజా ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలి.
- బయట ఆహార పదార్థాల జోలికి వెళ్లొద్దు.
- ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి.
- చిన్నారులు, వృద్ధులు శరీరం పూర్తిగా కప్పేలా దుస్తులు ధరించాలి.
- దోమతెరలు తప్పనిసరిగా ఉపయోగించాలి.
- ఇళ్ల చుట్టూ ఖాళీ ప్రదేశాల్లో వర్షపు నీరు నిలిచే చోట ఆయిల్ బాల్స్ వేయాలి.
- అనారోగ్యానికి గురైతే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుప్రతికి వెళ్లి వైద్యులను కలవాలి.

పాఠశాల ఆవరణ పరిశీలన



టేలాలు పరిశీలిస్తున్న కమిషనర్ సుందర్‌సింగ్

ఖానాపూర్: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ సుందర్‌సింగ్ సందర్శించారు. పాఠశాల ఆవరణలో వర్షపునీరు వెళ్లే దారి లేక అక్కడే నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. దీనిపై గత నెల 27న సాక్షిలో వరద వెళ్లే దారేది శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వర్షపునీరు వెళ్లేందుకు పురాతన డ్రెయినేజీ పునరుద్ధరించాలని నిర్ణయించారు. డ్రెయినేజీ ప్రాంతంలో ఉన్న టేలాలను తొలగించేందుకు యజమానులకు నోటీసులు ఇవ్వనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు జియా, షాకీర్, సిబ్బంది ఉన్నారు.

సాక్షి స్పందన

శిథిల భవనం పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్ ప్రవీణ్

భైంసారూరల్: మండలంలోని ఇలేగాం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పాత భవనాలు శిథిలావస్థకు చేరాయి. విద్యార్థులు ఈ భవనాల వద్దకు వెళ్తే ముప్పు పొంచి ఉందని.. గత నెల 19న సాక్షిలో శిథిల భవనాలు కూల్చేయరూ శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు మంగళవారం పాఠశాల భవనం పరిశీలించారు. భవనం కూల్చి వేసేందుకు ఆర్అండ్‌బీ అధికారులకు ఆదేశాలు ఇస్తామని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

విద్యతోనే సమాజంలో చైతన్యం



మాట్లాడుతున్న విద్యాపీఠం జిల్లా అధ్యక్షుడు రవీందర్

భైంసాటౌన్: విద్యతోనే సమాజంలో చైతన్యం వస్తుందని శ్రీ సరస్వతీ విద్యాపీఠం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు నార్లపురం రవీందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గుజిరిగల్లి శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా కార్యదర్శి గోపాల్ కిషన్, కార్యకారిణి సభ్యులు డాక్టర్ నగేశ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పించాలని పేర్కొన్నారు. మహనీయుల చరిత్ర, దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలు బోధించడం ద్వారా సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సమితి, ప్రబంధకారిణి సభ్యులు శివకుమార్ బచ్చువార్, సురేశ్, గుజ్జులవార్ లక్ష్మణ్, సుదర్శన్, పలువురు ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా వదిలేశారు



వడ్ఝురి(బి)లో ..



కుప్టి గ్రామంలో..



బెంబర గ్రామంలో నిరుపయోగంగా పరికరాలు

- గ్రామాల్లో వృథాగా సోలార్ ప్యానళ్లు

తానూరు: మారుమూల గ్రామాల్లో విద్యుత్ సమస్య తలెత్తినప్పుడు సోలర్ ప్యానల్ ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు 12 ఏళ్ల కిందట అప్పటి ప్రభుత్వం నాబార్డు నిధులతో 500 లీటర్ల వాటర్ ట్యాంక్, సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసింది. తానూరు మండలంలోని బోల్సా పంచాయతీ పరిధిలోని వడ్ఝురి(బి), వడ్గాం పంచాయతీ పరిధిలోని కుప్టి, బెంబర గ్రామపంచాయతీలో ఒక్కో గ్రామంలో రూ.3.50 లక్షలు ఖర్చు చేసి బోరుమోటారు వద్ద వాటర్ ట్యాంక్, సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేసి నీటిని అందించారు. మరమ్మతులకు గురవడం, దొంగలు బ్యాటరీలు ఎత్తుకెళ్లడంతో సోలార్ ప్యానళ్లు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. అధికారులు సోలార్ ప్యానళ్లకు మరమ్మతు చే యిస్తే విద్యుత్ సరఫరా లేని సమయంలో తాగునీ రు అందుతుందని గ్రామీణ ప్రజలు పేర్కొంటున్నారు.

వైద్యుల సేవలు వెలకట్టలేనివి



భైంసాలో వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

భైంసాటౌన్: వైద్యులు దైవంతో సమానమని..వారి సేవలు వెలకట్టలేనివని లయన్స్ క్లబ్ ఆఫ్ భైంసా డైమండ్ సభ్యులు అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా పట్టణంలోని ఏరియాస్పత్రిలో వైద్యులను ఘనంగా సన్మానించారు. మహిళా వైద్యులు పద్మావతి, సుమల, శ్రావణి, సరోజినితోపాటు ఆస్పత్రి సూపరింటెండెంట్ డా కాశీనాథ్‌ను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు మోహన్‌రావు, ముత్యంరెడ్డి, శేషరావు, కిశోర్‌కుమార్, శివకుమార్, సిబ్బంది ఉన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో క్లబ్ అధ్యక్షుడు వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ సుజాత, పలువురు వైద్యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ వంశీమాధవ్, డాక్టర్ స్వర్ణారెడ్డి, క్లబ్ సభ్యులు రాచమల్ల రాజశేఖర్, రాంచందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

'పది' టాపర్లకు సన్మానం

ఖానాపూర్: మస్కాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(మేవా) ఆధ్వర్యంలో మంగళవారం మస్కాపూర్ జెడ్పీఎస్ఎస్‌లో ఇటీవల పదోతరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో 565, 564 మార్కులు సాధించిన శ్రీవల్లి, రాజును శాలువాలతో సన్మానించి రూ.2016 నగదు చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేశారు. హెచ్ఎం నరేందర్‌రావు, మేవా ప్రధాన కార్యదర్శి రాములు, కోశాధికారి రాజన్న, సభ్యులు గంగన్న, విజయ్ ప్రకాశ్, వెంకట్రాములు, హారిక, భూమన్న తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

నిర్మల్‌ఖిల్లా: సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని వెంకటాపూర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి సంఘం నాయకులు జి.నారాయణరెడ్డి విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లను ఉచితంగా అందజేశారు. హెచ్ఎం సుహాసిని, ఉపాధ్యాయులు ఆకుల భూమేశ్, సురేశ్, సంగీత, కాలనీ అభివృద్ధి సంఘం నాయకులు భోజన్న, లక్ష్మణ్, తిరుపతిరెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

దస్తురాబాద్: మండలంలోని మున్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్‌పై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. అపరిచితులు ఫోన్ చేస్తే ఓటీపీలు చెప్పవద్దని తల్లిదండ్రులకు వివరించాలన్నారు. హెచ్ఎం వామన్‌రావ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

కడెం: ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సాయికిరణ్‌ను మంగళవారం కాంగ్రెస్ నాయకుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సైకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. శ్రీనివాస్, రాజేశ్వర్‌రెడ్డి, రాజు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేశారు. =నిర్మల్ ఏఎంసీ వైస్‌చైర్మన్ ఈటెల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఒడ్నాల రాజేశ్వర్, నాయకులు నరేశ్‌రెడ్డి, నారాగౌడ్, ప్రతాప్‌రెడ్డి, ఓస రాజేశ్వర్, గంగాధర్‌గౌడ్, కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వనమహోత్సవం

మామడ: మండలంలోని పాఠశాలల్లో మంగళవారం వనమహోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. హెచ్ఎంలు వెంకటరమణారెడ్డి తదితరులు అన్నారు.

చేతులు శుభ్రంగా కడుక్కోవాలి



మామడ కేజీబీవీలో భోజనం పరిశీలిస్తున్న ఎంపీడీవో సుశీల్‌రెడ్డి



లోకేశ్వరంలో అవగాహన కల్పిస్తున్న ఎంపీవో సోలమాన్‌రాజ్, సిబ్బంది

మామడ: ప్రతిఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ రోగాల బారిన పడకుండా ఉండాలని వైద్యాధికారి శ్వేత ప్రియదర్శిని అన్నారు. మంగళవారం మండలంలోని కొరిటికల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో బాలశక్తి కార్యక్రమం నిర్వహించారు. భోజనానికి ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత చేతులను సబ్బుతోకడుక్కోవాలని విద్యార్థులకు సూచించార. హెచ్ఎంవెంకటరమణారెడ్డి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

మామడ: విద్యార్థులకు నాణ్యమైన, రుచికర భోజనం అందించాలని ఎంపీడీఓ సుశీల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మామడ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, భోజనం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఖలీం అహ్మద్, కేజీబీవీ ప్రత్యేకాధికారి జ్యోతి ఉన్నారు.

లోకేశ్వరం: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో సోలమాన్ రాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని పంచగుడి, లోకేశ్వరం గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ డ్రై డేపై అవగాహన కల్పించారు. ఆయన వెంట కార్యదర్శులు రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఖానాపూర్: ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించేలా పంచాయతీ అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని తర్లపాడ్, మస్కాపూర్ గ్రామాల్లో డ్రైడేలో భాగంగా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. క్లోరినేషన్, శానిటేషన్ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

న్యూసాంగ్వీలో డ్రైడే

మామడ: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నిల్వనీటిని పారబోయించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుశీల్‌రెడ్డి, ఎంపీఓ ఖలీం అహ్మద్ పాల్గొన్నారు.

ఈ రోజు

విద్యుత్ సరఫరా బంద్

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని బంగల్‌పేట్ 11కేవీ, గాజులపేట్ 11 కేవీలైన్‌లో మరమ్మతుల నేపథ్యంలో బుధవారం ఉదయం 9 నుంచి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ నాగరాజ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ ఏరియా, మోచిగల్లీ, బుధవార్‌పేట్, గాంధీచౌక్, కబుతర్ కమాన్, బంగల్‌పేట్, నాయుడువాడ, బోయవాడ, రామారావుబాగ్, గాజులపేట్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోదారులు గమనించి సహకరించాలని కోరారు.

విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో జిల్లా విద్యుత్ విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంరెడ్డి, రాజేశ్వర్ మంగళవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. ఈ సమావేశంలో 70, 75, 80 ఏళ్లు పూర్తి చేసుకున్న విశ్రాంత ఉద్యోగులను సత్కరించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి జిల్లా అధికారులు హాజరవుతారని తెలిపారు. సభ్యులు తరలిరావాలని కోరారు.

అపూర్వ సమ్మేళనం



సమావేశమైన పూర్వవిద్యార్థులు

సారంగపూర్: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1989–90 సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు మంగళవారం సారంగపూర్ సమీపంలోని కరుణాకర్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సందడిగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి సత్కరించారు.

విద్యుత్ లైన్ సర్వే

కడెం: మండలంలోని గంగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసే సబ్‌స్టేషన్ విద్యుత్ లైను సర్వే చేపట్టినట్లు ఏఈఈ రాంసింగ్ పేర్కొన్నారు. .మండలంలోని ధర్మాజీపేట్ నుంచి ఖానాపూర్ మండలం బీర్నంది, బీర్నంది నుంచి గంగాపూర్ వరకు ఎనిమిది కిలోమీటర్ల మేర 33 కేవీ విద్యుత్ లైను సర్వే నిర్వహించినట్లు తెలిపారు. అటవీశాఖ అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖానాపూర్ ఎఫ్ఆర్వో కిరణ్, సిబ్బంది తదితరులున్నారు.

అవార్డ్ గ్రహీతకు సత్కారం

కడెం: మండలంలోని నవబ్‌పేట్ గ్రామంలోని సత్యం ట్రెడిషనల్ ట్రస్ట్‌కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు వచ్చిన విషయం తెలిసిందే. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ముడికె మల్లేశ్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి వెళ్లి ట్రస్ట్ చైర్మన్ రాపెల్లి సత్యంను శాలువాతో సన్మానించారు.

'విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం'



మాట్లాడుతున్న రఘురాం

నిర్మల్‌టౌన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా.. విద్యార్థులకు పూర్తిస్థాయిలో యూనిఫాం, సదుపాయాలు, ఖాళీ పోస్టులు భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఇందులో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కైలాశ్, కిరణ్, రాజేందర్, శ్రావణ్ ఉన్నారు.